రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

రాజశేఖర్(ఫైల్)

జన్నారం, ఫిబ్రవరి 3 :మండలంలోని కలమడుగు గ్రామంలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద అదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో జగిత్యాల జిల్లా కమ్మునూర్ గ్రామానికి చెందిన రాయవేణి రాజశేఖర్(32)మృతి చెందినట్లు స్థానిక ఎస్ఐ రాజవర్ధన్ సోమవారం తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. అల్లంల రవికుమార్ బైక్‌పై రాజశేఖర్‌తో కలిసి అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చి సిమెంట్ కుర్చీని ఢీకొనడంతో ఇరువురికి తీవ్రగాయాలయ్యాయి. వెంటనే స్థానికులు అంబులెన్స్‌లో ధర్మపురి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వైద్యులు పరీక్షించి రాజశేఖర్ మృతి చెందాడని తెలిపారు. రవికుమార్ పరిస్థితి విషమంగా ఉండడంతో జగిత్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు తెలిపారు. మృతుడి భార్య భాషవేణి అంజలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజవర్ధన్ తెలిపారు.

ఒమన్ దేశంలో మండల వాసి మృతి

జన్నారం, ఫిబ్రవరి 3 :మండలంలోని కలమడుగు గ్రామానికి చెందిన దుర్గం మల్లేశ్(48)ఒమన్ దేశంలో గుండెపోటుతో ఆదివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గతేడాది ఉపాధి కోసం దుర్గం మల్లేశ్ ఒమన్ వెళ్లాడు. భార్య, ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. చిన్న కూతురు శ్వేతకు ఈ నెల 8న పెండ్లి చేసేందుకు నిశ్చయించారు. ఆదివారం పోచమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు సైతం చేశారు. పెళ్లి జరగాల్సిన ఇంట్లో పెద్ద దిక్కయిన దుర్గం మల్లేశ్ గుండెపోటుతో మృతి చెందడంతో విషాదం నెలకొన్నది.

రైలు కిందపడి సింగరేణి ఉద్యోగి ఆత్మహత్య

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 3: సింగరేణి ఉద్యోగి అయిన రాచర్ల సురేశ్ (30) మంచిర్యాల పెద్దంపేట రైల్వే స్టేషన్ల మధ్యలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు జీఆర్‌పీ ఎస్ఐ మహేందర్ తెలిపారు. సోమవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం సీసీసీ నస్పూర్‌కు చెందిన సురేశ్ ఐకే 1 గనిలో బదిలీ వర్కర్‌గా సింగరేణి ఉద్యోగం చేస్తున్నట్లు కుటుంబ కలహాలతో ఆదివారం రాత్రి ఇంట్లో నుంచి బయటకు వెళ్లి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. సురేశ్‌కు భార్య ప్రణిత, కూతురు ఉన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ఉరేసుకుని కార్మికుడు..

జైపూర్, ఫిబ్రవరి 3: జైపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని టేకుమట్ల గ్రామంలో కొత్తపల్లి శ్రీనివాస్ (45) సోమవారం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..శ్రీనివాస్ ఎస్టీపీపీలో కాంట్రాక్టు కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. కొంతకాలంగా అనారోగ్యంతో ఇంటి వద్దే ఉంటున్నాడు. రెండు రోజుల క్రితం భార్య పుట్టింటికి వెళ్లడం చూసి ఇంట్లో ఎవరూలేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య తేజ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత

పట్టుకున్న కలపతో ఎఫ్ఆర్వో

దండేపల్లి, ఫిబ్రవరి 3 : దండేపల్లి మండలంలోని తాళ్లపేట రేంజ్ పరిధిలోని ఊట్ల గ్రామ సమీపంలో అక్రమంగా తరలిస్తున్న కలప దుంగలను పట్టుకున్నట్లు తాళ్లపేట రేంజర్ సుష్మారావు తెలిపారు. ద్విచక్ర వాహనంపై కలప తరలిస్తున్నారనే సమాచారం మేరకు అటవీ అధికారులు వెంబడించగా 9 దుంగలు, ద్విచక్ర వాహనాన్ని అక్కడే వదిలేసి నిందితుడు పారిపోయాడన్నారు. పట్టుకున్న కలప విలువ రూ.33,321 ఉంటుందని రేంజర్ తెలిపారు. ఈ దాడిలో ఎఫ్‌బీవో సాయి, బేస్ క్యాంప్ సిబ్బంది ఉన్నారు.

అనుమానిత వేటగాళ్ల పట్టివేత

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 3: కాగజ్‌నగర్ పట్టణంలోని రైల్వేస్టేషన్‌లో అనుమానిత వేటగాళ్లను సోమవారం అటవీ శాఖ అధికారులు అదుపులో తీసుకున్నారు. జైపూర్ నుంచి చెన్నై వెళ్లే రైలులో వేటగాళ్లు ప్రయాణిస్తున్నారని అందిన సమాచారం మేరకు అధికారులు సోదాలు నిర్వహించారు. కొందరి వద్ద ఉన్న మూటలను పరిశీలించగా అందులో వేటకు ఉపయోగించే పరికరాలు లభించడంతో అటవీ శాఖ అధికారులు వారిని అదుపులోకి తీసుకున్నారు. మహారాష్ట్రలోని నాగపూర్ అటవీ ప్రాంతంలో అడవి జంతువులను వేటాడి అక్కడి నుంచి బయలుదేరడంతో పోలీసులు, ఆరిఫ్, అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా సోదాలు నిర్వహించి వారిని అదుపులో తీసుకున్నారు.

రామగుండం కమిషనరేట్‌కు మూడవ స్థానం

క్రీడాకారులు సాధించిన కప్‌తో సీపీ శ్రీనివాస్

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 3: రాష్ట్రస్థాయి పోలీస్ గేమ్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో ఓవరాల్ ఛాంపియన్ షిప్ లో రామగుండం పోలీస్ కమిషనరేట్ మూడవ స్థానం వచ్చినందున రామగుండం సీపీ శ్రీనివాస్ క్రీడాకారులను అభినందించారు. సోమవారం కమిషనరేట్‌లో సీపీని క్రీడాకారులు మర్యాదపూర్వకంగా కలిశారు. కాళేశ్వరం జోన్ పరిధిలో మొత్తం గోల్డ్ మెడల్స్ 16, సిల్వర్ మెడల్స్ 24, బ్రాంచ్ మెడల్స్ 32, మొత్తం 73 మెడల్స్ వచ్చాయన్నారు. కరీంనగర్‌లో జరిగిన 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు జరిగిన ఈ క్రీడల్లో కాళేశ్వరం జోన్ కి చెందిన క్రీడాకారులు రామగుండం కమిషనరేట్ గోల్డ్ మెడల్ 11, సిల్వర్ మెడల్స్ 15, కాంస్య పతకాలు 21 సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధితశాఖ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చైన్నైలో దొరికిన ధ్రువ ఆచూకీ

బాలుడు ధ్రువను కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న రూరల్ ఏసీపీ శుభం ప్రకాశ్

గంగాధర, ఫిబ్రవరి 3 : గత నెల 27న మండలంలోని కొండన్నపల్లి గ్రామ శివారులో మమత అనే మహిళా హత్యకు గురి కాగా, ఆమెతో పాటే ఉన్న కుమారుడు ధ్రువ అదృశ్యమైన విషయం తెలిసిందే. కాగా, నిందితులతో పాటు బాలుడు తమిళనాడు రాష్ట్రం చెన్నైలో ఉన్నట్లు కనిపెట్టిన పోలీసులు, సోమవారం అతడిని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కరీంనగర్ రూరల్ ఏసీపీ శుభం ప్రకాశ్ తెలిపిన వివరాల ప్రకారం.. కొండన్నపల్లి గ్రామ శివారులో గత నెల 27వ తేదీన గుర్తు తెలియని మహిళా మృతదేహం పడి ఉందన్న సమాచారంతో, గ్రామ పంచాయతీ సెక్రటరీ నాగేల్లి జ్యోతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో భాగంగా మృతురాలిని మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఖాసీంపేటకు చెందిన మమత (25)గా గుర్తించారు. మృతదేహాన్ని గత నెల 29వ తేదీ కుటుంబ సభ్యులకు అప్పగించగా అంత్యక్రియలు నిర్వహించారు. మమతను భరత్ అనే వ్యక్తి ఆరేండ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకోగా, వీరికి నాలుగేళ్ల కుమారుడు ఉన్నాడు. భార్యాభర్తల మధ్య మనస్పర్థాల కారణంగా గత 4 నెలలుగా వేరుగా జీవిస్తున్నారు. మమత తన కుమారుడు ధ్రువ(4)తో కలిసి మంచిర్యాలలోని ఆమె బంధువుల ఇంట్లో నివసిస్తున్నది. గత నెల 25న మంచిర్యాలలోని బంధువుల ఇంటి నుంచి బాలుడితో కలిసి బయటకు వెళ్లిన మమత, హత్యకు గురై గంగాధర మండలం కొండన్నపల్లి గ్రామ శివారులో శవమై తేలింది. ఈ ఘటనలో మమత వెంట ఉన్న బాలుడు అదృశ్యమయ్యాడన్న విషయం తెలుసుకుని చొప్పదండి సీఐ ఆర్ ప్రకాశ్ గౌడ్, ఎస్సై నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బృందంగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలో ఓ హోటల్‌లో నిందితులు, వారి వెంటే బాలుడు కూడా ఉన్నట్లు గుర్తించిన పోలీసులు ఆదివారం పథకం ప్రకారం వారిని పట్టుకునే ప్రయత్నం చేశారు. అప్రమత్తమైన నిందితులు బాలుడిని హోటల్ రూములోనే వదిలేసి పారిపోయారు. బాలుడిని జాగ్రత్తగా కరీంనగర్‌కు తీసుకువచ్చినట్లు తెలిపారు. సోమవారం కరీంనగర్ రూరల్ ఏసీపీ ఏఎస్పీ శుభం ప్రకాశ్ ఆధ్వర్యంలో బాలుడి నానమ్మ, తాతయ్య మేడ రాంచందర్, లక్ష్మికి అప్పగించారు. కేసుకు సంబంధించిన విచారణ ఇంకా కొనసాగుతున్నదని, ఈ హత్యకు కారణమైన నిందితులని త్వరలో పట్టుకుంటామని, ఘటనకు సంబందించిన పూర్తి వివరాలు వెల్లడిస్తామని సీఐ ఆర్ ప్రకాశ్ గౌడ్ తెలిపారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

శివాలయంలో హోమం నిర్వహిస్తున్న వేద పండితులు

తాండూర్, ఫిబ్రవరి 3 : తాండూర్ మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ శివాలయం తృతీయ వార్షికోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్చలాపూర్‌కు చెందిన వేదమూర్తులు దుద్దిళ్ల మనోహర శర్మ అవధాని ఆధ్వర్యంలో వేద పండితులు ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. హోమ పూజలో ఆలయ కమిటీ చైర్మన్ ఎలుక రాంచందర్ విజయలక్ష్మి దంపతులు, పురంశెట్టి రాజు తిరుమల దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు మద్దిబోయిన గోపాల్, పెర్క రాజన్న, కోశాధికారి వావిలాల రమేశ్, ముఖ్య సలహాదారుడు సురభి ఆగమరావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లు బంద్

తాండూర్, ఫిబ్రవరి 3 : బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని తాండూర్ మండలం రేపల్లెవాడలోని మహేశ్వరి, శ్రీరామ జిన్నింగ్ మిల్లుల్లో సీసీఐలో పత్తి కొనుగోళ్లను, జిన్నింగ్ మిల్లుల్లో పత్తి, గింజలు అధికంగా నిల్వలు పేరుకుపోవడంతో ఈ నెల 5వ తేదీ వరకు పత్తి కొనుగోళ్లు బంద్ చేసినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి సిద్ధం భాస్కర్ తెలిపారు. తిరిగి 6వ తేదీ గురువారం నుంచి యధావిధిగా కొనుగోళ్లు జరుగుతాయని, రైతులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు. రైతుల వద్ద పత్తి నిలువలు ఉన్నంతవరకు సీసీఐ వారు కొనుగోలు చేస్తారని, రైతులు ఆందోళన చెందవద్దన్నారు.

అనాథాశ్రమానికి నిత్యావసర సరుకులు అందజేత

హాజీపూర్, ఫిబ్రవరి 3 : మండలంలోని గుడిపేటలో ఉన్న 13వ ప్రత్యేక తెలంగాణ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ పీ వెంకట్రాములు ఆధ్వర్యంలో ఏఆర్సీ శిక్షణలో ఉన్న కంపెనీ పోలీసులు సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని ఆనంద నిలయంలోని అనాథాశ్రమానికి నిత్యావసర సరుకులతో పాటు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ కాళిదాసు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

డిజిటల్ క్రాప్ సర్వే ప్రారంభం

లక్షెట్టిపేట, ఫిబ్రవరి 3 : మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో డిజిటల్ క్రాప్ సర్వేను వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రారంభించారని మండల వ్యవసాయ అధికారి ఆర్. శ్రీకాంత్ తెలిపారు.. మండలంలోని ఐదు క్లస్టర్లకు గాను ప్రతి క్లస్టర్లో 2000 ఎకరాలు డిజిటల్ క్రాప్ సర్వే చేయాల్సి ఉంది. మిగతా ఏరియా రెగ్యులర్ క్రాప్ బుకింగ్ పద్ధతిలో చేయాల్సిందిగా శనివారం ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో సోమవారం ఎంపికైన గ్రామాల్లో డిజిటల్ క్రాప్ సర్వేను వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రారంభించినట్లు తెలిపారు.

పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

నస్పూర్, ఫిబ్రవరి 3 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని లక్ష్మీనగర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా కిడ్స్ ఎలిమెంటరీ పాఠశాల పేరుతో ప్రచారాలు చేస్తున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, తిరుపతి, సన్నిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వినతుల వెల్లువ

దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న హరికృష్ణ, కాలనీ వాసులు

నస్పూర్, ఫిబ్రవరి 3 : మంచిర్యాల కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా మంచిర్యాల, బెల్లంపల్లి, చాకెపల్లి, చెన్నూరు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తునూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు.

సాయికుంటలో గుర్రపుడెక్కను తొలగించాలి

మంచిర్యాలటౌన్, ఫిబ్రవరి 3: మంచిర్యాల పట్టణంలోని సాయికుంటలో గుర్రపుడెక్క పూర్తిగా పెరిగిపోయి దుర్వాసన వస్తున్నదని, వెంటనే తొలగించాలని ఐదోవార్డు మాజీ కౌన్సిలర్ సుదమల్ల హరికృష్ణతోపాటు ఆ చెరువు చుట్టు పక్కల నివసించే ప్రజలు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌కు ప్రజాఫిర్యాదుల విభాగం కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షుడు తాటిపల్లి అశోక్, బీ రమేశ్, ప్రమోద్‌రెడ్డి, జీ శ్రీధర్, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లిలో ఒకే దరఖాస్తు

బెల్లంపల్లి, ఫిబ్రవరి 3 : బెల్లంపల్లి మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ఈ వారం నుంచి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించాలని ఆర్డీవో హరికృష్ణ ఆదేశాలు జారీ చేశారు. అర్జీదారులకు తెలియకపోవడంతో సోమవారం ఒకే దరఖాస్తు వచ్చింది.

న్యాయం చేయాలని వినతి

దహెగాం, ఫిబ్రవరి 3: మండలంలోని ఇట్యాల గ్రామానికి చెందిన సందెల పోషన్న తన ఇల్లు, ఇంటి స్థలం విషయంలో నెలకొన్న సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని సోమవారం కలెక్టర్ వినతి పత్రం అందజేశారు. తన తండ్రి చనిపోయిన తర్వాత వారసత్వంగా వచ్చిన ఇల్లు, ఇంటి స్థలాన్ని తన సొంత సోదరుడై సందెల మల్లేశ్ దౌర్జన్యం చేస్తూ ఆ ఇల్లు, స్థలాన్ని తానే స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నాడని ఈ విషయంపై దహెగాం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదన్నారు. ఈ సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని వినతి పత్రంలో కోరారు.

దహెగాం : కలెక్టర్ అందజేసిన వినతి పత్రాన్ని చూపిస్తున్న సందెల పోషన్న

మెనూ ప్రకారం భోజనం అందించాలి

• కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

గురుకుల విద్యాలయంలో భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

ఆసిఫాబాద్ టౌన్, ఫిబ్రవరి 3: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. సోమవారం ఆసిఫాబాద్ మండలం బాబాపూర్‌లోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటశాలను పరిశీలించి, విద్యార్థులకు మధ్యాహ్నం అందించే వంటలను, స్టోర్ రూమ్‌లోని సరుకులను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు తాజా కూరగాయలతో కూరాలు వండాలని తెలిపారు. కాలం చెల్లిన సరుకులను ఉపయోగించకూడదని సూచించారు. తొమ్మిదో తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు గణితంపై పలు ప్రశ్నలను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రత్నాబాయి, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు, చిన్నపిల్లల రక్షణకు ప్రాధాన్యం

• కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు

మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు

ఆసిఫాబాద్ టౌన్, ఫిబ్రవరి 3: మహిళలు, చిన్నపిల్లల రక్షణే పోలీస్‌శాఖ తొలి ప్రాధాన్యతనిస్తామని, మహిళలు సమస్యలపై నిర్భయంగా పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు అన్నారు. మహిళలు, చిన్నపిల్లలకు చట్టాలపై షీ టీం, భరోసా టీం ద్వారా జిల్లాలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా షీ టీం, భరోసా సెంటర్ ద్వారా 86 హాట్‌స్పాట్‌లలో 15 అవగాహన, ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్లు, విద్యాసంస్థలు, పనిప్రదేశాలో మహిళలు ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, హింసకు గురి అయినట్లయితే జిల్లా షీ టీం లేదా భరోసా కేంద్రాన్ని సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు. జనవరిలో రెండు పిర్యాదులు స్వీకరించామని, వారికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెఎలిపారు. సోషల్‌మీడియాలో మోసగాళ్లపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆసిఫాబాద్ డివిజన్ షీ టీం నంబర్ 8712670564, కాగజ్‌నగర్ డివిజన్ షీ టీం నంబర్ 8712670565 లేదా డయల్ 100కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించాలి

కోటపల్లి, ఫిబ్రవరి 3 : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో ప్రవేశాలు పొందాలని చెన్నూర్ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం శ్రీకాంత్ శర్మ, సందీప్ కుమార్, అనిల్, రంజిత్ సూచించారు. కోటపల్లి మండలంలోని పారుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలను సందర్శించి పదవతరగతి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించిన అనంతరం ఏ గ్రూప్ తీసుకుంటే వారి లక్ష్యాలను చేరుకోవచ్చో వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నులిపురుగుల నిర్మూలనను విజయవంతం చేయాలి

పోస్టర్లను విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులు

నస్పూర్, ఫిబ్రవరి 3 : జిల్లాలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ మోతీలాల్, డీఎంహెచ్‌వో హరీశ్‌రాజ్‌తో కలిసి జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం పోస్టర్లను విడుదల చేశారు. ఈ నెల 10న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని 1 నుంచి19 సంవత్సరాల పిల్లలందరికి నులి పురుగుల నిర్మూలన కోసం ఆల్బెండజోల్ మాత్రలు అందించనున్నట్లు తెలిపారు. అందని వారికి ఈ నెల 17న మళ్లీ మాత్రలు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప వైద్యాధికారులు అనిత, ప్రసాద్, సుధాకర్‌నాయక్, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్‌ఖాన్, మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయం

నస్పూర్, ఫిబ్రవరి 3 : మంచిర్యాల జిల్లాలో అత్యవసర సేవలు, సికిల్ తలసేమియా వ్యాధి గ్రస్తులకు రక్తనిధి కేంద్రం ద్వారా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శ్రీశ్రీనగర్‌లోని రెడ్‌క్రాస్ సొసైటీ ఆనంద నిలయంలో తలసేమియా సికిల్‌సెల్ వార్డు నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బొప్పు సతీశ్, సభ్యులు పాల్గొన్నారు.

మైసమ్మ జాతరకు ఏర్పాట్లు పరిశీలించిన డీసీపీ

ఏర్పాట్లు పరిశీలిస్తున్న డీసీపీ భాస్కర్

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 3: క్యాతనపల్లి మున్సిపాలిటీ 9వ వార్డు పరిధిలోని బొక్కలగుట్ట శివారులోని గాంధారి ఖిల్లాలో ఈ నెల 14,15,16 తేదీల్లో జరిగే జాతరకు ఏర్పాట్లను మంచిర్యాల డీసీపీ భాస్కర్ పరిశీలించారు. సోమవారం సాయంత్రం బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, మందమర్రి సీఐ శశిధర్, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, నాయకపోడ్ సేవా సంఘం సభ్యులతో కలిసి గాంధారి ఖిల్లాను సందర్శించారు. ప్రధాన రోడ్లు, వాహనాల పార్కింగ్ ఏరియాలు, చెక్ పోస్ట్ పాయింట్ల ఏర్పాటు విషయాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకపోడ్ సేవా సంఘం నాయకులు, జాతర నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్స్ ప్రారంభం

పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

నస్పూర్, ఫిబ్రవరి 3 : జిల్లాలో ఇంటర్ సెకండియర్‌ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటిసారిగా సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు నిర్వహించారు. మొదటి రోజు పరీక్షలో 1109 మంది విద్యార్థులకు గాను ఉండగా 1014 మంది గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను డీఐఈవో అంజయ్య పరిశీలించారు.

శ్రీరాంపూర్‌లో రాష్ట్ర స్థాయి రగ్బీ క్రీడా పోటీలు ప్రారంభం

రాష్ట్ర స్థాయి రగ్బీ క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో క్రీడాకారులు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 3 : శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో సోమవారం రగ్బీ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి రగ్బీ క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆవునూరి మహేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలను జిల్లా అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ, నస్పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ సుర్మిల వేణు ప్రారంభించారు. 33 జిల్లాల నంచి బాలబాలికల జట్లు పాల్గొన్నాయి. ప్రతిభ చూపిన వారిని రాష్ట్ర జట్టుకు ఎంపిక చేసి ఈ నెల 11 నుంచి 17 వరకు మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో జాతీయ స్థాయి పోటీలకు పంపిస్తామని జిల్లా ప్రధాన కార్యదర్శి మహేశ్ పేర్కొన్నారు. ఈ కార్యకమంలో రగ్బీ అసోసియేషన్ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, గణేశ్, రవికుమార్, అన్ని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెలోకి

రెబ్బెన, ఫిబ్రవరి 3: రెండవ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రెబ్బెన పీహెచ్‌సీ డాక్టర్ సుజిత్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. ఇటీవల ఇచ్చిన నోటిఫికేషన్‌లో రెండవ ఏఎన్ఎంల పోస్టులు పెంచాలని, వందశాతం గ్రాస్ సాలరీ ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్లు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ వెంటనే చెల్లించాలని కోరారు. ఈ నెల 6న డీఎంహెచ్‌వో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని, అయినా పరిష్కరించకపోతే ఈ నెల 17న నిరవధిక సమ్మెలోకి వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎం యూనియన్ ఏఐటీయూసీ జిల్లా జాయింట్ సెక్రటరీ ప్రమీల, రెండవ ఏఎన్ఎంలు వనిత, తులసీ, సునీత ఉన్నారు.

ఇంటికి చేరిన ఆశ్రమ పాఠశాల విద్యార్థి

బాలుడిని కుటుంబసభ్యులకు అప్పగిస్తున్న పోలీసులు

చింతలమానేపల్లి, ఫిబ్రవరి 3 : మండలంలోని కేతిని ఆశ్రమ పాఠశాల నుంచి మిస్సింగ్ అయిన విద్యార్థి సోమవారం సాయంత్రం గ్రామ శివారులో కనిపించాడు. రవీంద్రనగర్-2 గ్రామానికి చెందిన ప్రక